## పత్తి కొనుగోళ్లు నిలిపివేత

బోథ్, జనవరి 25: బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని బోథ్, పొచ్చర, సోనాల, నేరడిగొండ సీసీఐ కేంద్రాల్లో ఈనెల 26 నుంచి 28వ తేదీ వరకు పత్తి కొనుగోళ్లను నిలిపివేస్తున్నట్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి దేవన్న ఒక ప్రకటనలో తెలిపారు. తిరిగి ఈనెల 29న యథావిధిగా పత్తి కొనుగోళ్లు జరుగుతాయని, రైతులు గమనించి సహకరించాలని కోరారు.

## దరఖాస్తు చేసుకోవాలి

ఎదులాపురం, జనవరి 25: తెలంగాణ గిరిజన సంక్షేమ పురుషుల డిగ్రీ కళాశాలలో గెస్ట్ ఫ్యాకల్టీగా పని చేసేందుకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ పీ లక్ష్మీప్రసన్న ఒక ప్రకటనలో తెలిపారు. ఇంగ్లిష్, జూవాలజీ, కెమిస్ట్రీ, ఎకనామిక్స్ సబ్జెక్ట్ భోధించేందుకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. సంబంధిత సబ్జెక్టులో పీజీలో ఫస్ట్‌క్లాస్, పీహెచ్‌డీ కలిగి ఉన్నవారికి ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. దరఖాస్తులు ఈనెల 31 తేదీ వరకు చేసుకోవచ్చునని తెలిపారు. ఫిబ్రవరి మొదటి వారంలో అర్హులైన, అర్హత కలిగిన వారికి డెమో నిర్వహిస్తామని తెలిపారు. వివరాలకు సెల్ నంబర్ 9849390495లో సంప్రదించాలన్నారు.

## వైద్యశిబిరం తనిఖీ

ఆదిలాబాద్ రూరల్, జనవరి 25: ఆదిలాబాద్ రూరల్ మండలంలోని అడ్డగుట్ట గ్రామంలో గురువారం పీఎం జన్‌మన్‌లో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన సికిల్ సెల్ కార్యక్రమాన్ని రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు ఈశ్వరీబాయి పరిశీలించారు. కొలాం, తోటి కులస్తుల గురించి, ఆరోగ్య స్థితిగతులను డాక్టర్ సర్ఫరాజ్‌ను అడిగి తెలుసుకున్నారు. హెల్త్ అసిస్టెంట్లు లలిత, మమత పాల్గొన్నారు.

### దహీగూడలో పీఎం జన్‌మన్ ప్రోగ్రాం

ఆదిలాబాద్ రూరల్, జనవరి 25: మండలంలోని అంకోలి పీహెచ్‌సీ పిప్పల్‌దరి సబ్ సెంటర్ పరిధిలోని దహిగూడలో గురువారం ప్రధాన మంత్రి జన్‌మన్ ప్రోగ్రాం నిర్వహించారు. డాక్టర్ సర్ఫరాజ్ ఆధ్వర్యంలో కొలాం గిరిజనులకు సికిల్ సెల్, ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. వైద్య సిబ్బంది రోహిదాస్, ఆశ, జయ, పాల్గొన్నారు.

నార్నూర్, జనవరి 25: మండలంలోని చోర్‌గావ్ పంచాయతీ పరిధిలోని కొలాంగూడలో గురువారం వైద్య శిబిరం నిర్వహించారు. కొలాం గిరిజనులకు వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. వైద్యాధికారి రాంబాబు, అరోగ్య పర్యవేక్షకుడు చౌహాన్ చరణ్‌దాస్, సిబ్బంది హిమబిందు, ప్రియాంక, ఉమేశ్వరీ, గంగాలక్ష్మి, లక్ష్మన్, పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్,గోకుల్, ఆశ కార్యకర్తలు ఉన్నారు.

## ఘనంగా ఉర్సు

ఆదిలాబాద్ రూరల్, జనవరి 25: ఆదిలాబాద్ రూరల్ మండలం అంకోలి శివారులోని సాదుల్లా బాబా దర్గాలో గురువారం ఘనంగా ఉర్సు నిర్వహించారు. నిర్వాహకులు మంగారపు మల్లేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నిజామాబాద్, హైదరాబాద్‌కు చెందిన ఫకీర్ల విన్యాసాలు గగుర్పొడిచాయి. గ్రామం నుంచి ఉదయం 11 గంటలకు ప్రారంభమైన శోభాయాత్ర మధ్యాహ్నం మూడు గంటలకు దర్గాకు చేరుకుంది. ఆదిలాబాద్, మహారాష్ట్ర నుంచి భక్తులు తరలివచ్చారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ

నార్నూర్, జనవరి 25: తాడిహత్నూర్ గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత బాలుర పాఠశాలలో తెలంగాణ గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ క్యాలెండర్‌ను ఆ సంఘం నాయకులు గురువారం ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షుడు విజయశేఖర్, సలహాదారులు మేర్‌సింగ్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, తానాజీ, జగన్, గణేశ్, రామేశ్వర్, జైవంత్‌రావ్, సంజీవ్, లక్ష్మణ్, గజానంద్, రమేశ్ తదితరులున్నారు.

# ఓటే వజ్రాయుధం

- ప్రతి ఒక్కరూ ఓటరుగా పేరు నమోదు చేసుకోవాలి
- యువతకు అధికారులు, ప్రజాప్రతినిధుల పిలుపు

ఉట్నూర్: సీనియర్ ఓటర్లను సన్మానిస్తున్న ఆర్డీవో

**ఓటు వజ్రాయుధమని అధికారులు ప్రజాప్రతినిధులు పిలుపు నిచ్చారు. 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా గురువారం వివిధ కార్యక్రమాలు చేపట్టారు. ఆయా చోట్ల ర్యాలీలు తీశారు.**

బోథ్, జనవరి 25: జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా మండల కేంద్రం లో ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం వద్ద ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం సీనియర్ ఓటర్లు, యువ ఓటర్లు, ఉత్తమ బూత్ స్థాయి అధికారులను తహసీల్దార్ సుభాష్ చందర్ సన్మానించారు. ఎంపీడీవో సుశీల్ రెడ్డి, ఎస్ఐ రాము, డీటీ సూరజ్, నాయబ్ తదితరులు పాల్గొన్నారు.

మండలకేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ఓటు ప్రాముఖ్యతపై నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీయట్ అధికారి రవీందర్ పాల్గొన్నారు. కరస్పాండెంట్ రాజశేఖర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు ప్రవీన్ రెడ్డి, కార్తీక్, దీప, ముత్యం, సతీశ్, నరేశ్, నవీన్, ప్రసాద్, రాజేశ్వర్, స్వామి, మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

### నేరడిగొండలో..

నేరడిగొండ, జనవరి 25 : నేరడిగొండలో విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఓటు నమోదుపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. పాఠశాలల విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులకు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సంతోష్ రెడ్డి , ఆర్ ఐ నాగోరావ్, సీనియర్ అసిస్టెంట్ మీరాబాయి, సర్పంచ్ పెంట వెంకటరమణ, పంచాయతీ కార్యదర్శి రాఘవేంద్ర, ప్రధానోపాధ్యాయులు మణిలత, పద్మ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ఇచ్చోడలో..

ఇచ్చోడ, జనవరి 25: రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాల ని తహసీల్దార్ తుకారాం అన్నారు. తహసీల్ కార్యాలయం నుంచి ర్యాలీ నిర్వహించా రు. సర్పంచ్ సునీత, డీటీ రామారావ్, ఎంఈవో ఉదయ్‌రావ్ పాల్గొన్నారు.

### సిరికొండలో..

సిరికొండ మండల కేంద్రంలో గురువారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి తహసీల్ కార్యాలయం వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యార్థులు, అధికారులు ప్రతిజ్ఞ చేశారు. విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. తహసీల్దార్ విజయ్‌కుమార్, డీటీ ఉపేందర్, ఆర్ఐ విలాస్, కాం ప్లెక్స్ హెచ్ఎం రాధాకృష్ణ, సర్పంచ్ నర్మద పాల్గొన్నారు.

### బజార్‌హత్నూర్‌లో..

బజార్‌హత్నూర్ జనవరి 25: బజార్‌హత్నూర్ గ్రామంలో యువకులు, విద్యార్థులతో కలిసి తహసీల్దార్ శంకర్ ర్యాలీ నిర్వహించారు. ఓటు హక్కు గురించి ప్రజలకు అవగహన కల్పించారు. ఉపాధ్యాయులు, సిబ్బంది, బీఎల్‌వోలు, పాల్గొన్నారు.

### ఇంద్రవెల్లిలో..

ఇంద్రవెల్లి, జనవరి 25: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల వద్ద ఓటరు నమోదుపై రెవెన్యూ శాఖ అధికారులు, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ చేశారు. తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, గిర్దావర్ మెస్రం లక్ష్మణ్ పాల్గొన్నారు.

### నార్నూర్‌లో..

నార్నూర్, జనవరి 25: ఓటు హక్కు వజ్రాయుధం వంటిందని తహసీల్దార్ జాడి రాజా లింగం అన్నారు. నార్నూర్, గాదిగూడ మండలంలో అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, యువకుల ఆధ్వర్యంలో ర్యాలీ తీశారు. ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ అమృత్‌లాల్, ప్రిన్సిపాల్ ఉపేందర్, మహేందర్, కేజీబీవీ ప్రత్యేకాధికారులు హిమబిందు, ప్రియాంక, రెవెన్యూ, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

### జైనథ్‌లో..

జైనథ్, జనవరి 25: మండలకేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులతో గురువారం ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ ఆవరణలో మానవహారం ఏర్పాటు చేసి ఓటు హక్కు ప్రతిజ్ఞ చేయించారు. డిప్యూటీ తహసీల్దార్ రాథోడ్ రాజేశ్వరి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు నితిన్, విజయ్, హెచ్ఎం లస్మన్న, జూనియర్ అసిస్టెంట్ ప్రకాశ్ పాల్గొన్నారు.

### గుడిహత్నూర్‌లో..

గుడిహత్నూర్, జనవరి 25: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్టీసీ బస్టాండ్ వద్ద విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, అధికారులు మానవహారంగా ఏర్పడి ఓటు హక్కు ప్రతిజ్ఞ చేశారు. సర్పంచ్ జాదవ్ సునీత, డీటీ భాగ్యలక్ష్మి, ఎంఈవో ఆర్ నారాయణ, ఎంపీవో లింగయ్య, ఎస్ ఐ సయ్యద్ ఇమ్రాన్, హెచ్ఎం దేవిదాస్, ఆర్ఐ అరుణ్, బీఎల్ వోలు అశోక్, ఛాయా, సంగీత, తదితరులు పాల్గొన్నారు.

### తాంసి, భీంపూర్ మండలాల్లో..

తాంసి, జనవరి 25: మండలకేంద్రంలో విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ లక్ష్మి ఓటరు ప్రతిజ్ఞ చేశారు. ఓటు హక్కు ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. సర్పంచ్ స్వప్న రత్న ప్రకాశ్, ఎంపీడీవో భూమయ్య, ఎంఈవో శ్రీకాంత్, నాయబ్ తహసీల్దార్ విష్ణు జాదవ్, జూని యర్ అసిస్టెంట్ దారవేణి రాఘవేంద్ర, ఉపాధ్యా యులు పవన్, సౌజన్య పాల్గొన్నారు.

తాంసి(భీంపూర్), జనవరి 25: మండలంలోని పిప్పల్‌కోటి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. హెచ్ఎం వైద్య మహేశ్, ఉపాధ్యాయులు రమేశ్, శంకర్, వీర కుమార్ పాల్గొన్నారు.

ఉట్నూర్, జనవరి 25: పట్టణంలోని ప్రధాన రహదారిపై విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆర్డీవో జీవాకర్‌రెడ్డి మాట్లాడుతూ యువత ఓటు హక్కును పొందాలని సూచించారు. డీటీ భుజంగ్‌రావు, నాయకులు ధరణి రాజేశ్ పాల్గొన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో ప్రమాణం చేయించి ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రిన్సిపాల్ పావని వివరించారు. అధ్యాపకులు కేశవులు, మంజు ల, శ్రీనివాస్, సువర్ణ, శ్రీలత, గణేశ్, వినోద్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

తాంసి: ప్రతిజ్ఞ చేస్తున్న సర్పంచ్, అధికారులు

ఇచ్చోడ: మానవహారంగా ఏర్పడిన విద్యార్థులు

గుడిహత్నూర్‌లో ర్యాలీ తీస్తున్న అధికారులు, ఉపాధ్యాయులువిద్యార్థులు

# పంచాయతీల అభివృద్ధిలో సర్పంచ్‌లే కీలకం

- ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి

నార్నూర్, జనవరి 25: పంచాయతీ అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర కీలకమని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి అన్నారు. మండలంలోని మాన్కాపూర్ పంచాయతీలో గురువారం క్రీడా ప్రాగంణం,పార్కు ప్రారంభోత్సవంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. నిధులు సక్రమంగా వినియోగిస్తూ, పంచాయతీలను అభివృద్ధి పర్చుకోవాలని సూచించారు. డిజిటల్ క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేసిన సర్పంచ్ రాథోడ్ సావీందర్‌ను అభినందించారు. ఎంపీపీ కనక మోతుబాయి,ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తోడసం నాగోరావ్, సర్పంచులు బానోత్ గజానంద్ నాయక్, రూప్‌దేవ్, రాథోడ్ విష్ణు, ఫడ్ విష్ణు, మెస్రం రూప్‌దేవ్ పటేల్, ఉపసర్పం చ్ రూప్‌దేవ్, తదితరులున్నారు.

### ఖాందేవ్ సన్నిధిలో..

మండల కేంద్రంలోని ఖాందేవ్ ఆలయంలో తొడసం వంశీయుల ఆధ్వర్యంలో గురువారం రాత్రి మహాపూజలు నిర్వహించి జాతరను ప్రారంభించారు. ఈ పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే కోవలక్ష్మి పాల్గొనగా, ఆలయ కమిటీ, తొడసం వంశీయులు ఘన స్వాగతం పలికారు. ఆలయంలో ఎమ్మెల్యే పూజలు చేశారు. కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు. ఆలయ అభివృద్ధికి సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఎంపీపీ కనక మోతుబాయి,మాజీ జడ్పీటీసీ రూపావతిజ్ఞానోబాపుష్కర్,ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తొడసం నాగోరావ్ తదితరులు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మిని సన్మానిస్తున్న తొడసం వంశీయులు

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★I, PASARTI RAMESH, S/O BUCHAIAH (Old name) R/o. H.No. 3-111/1, Laxmikanthapur, Mdl: Dandepalli, Dist: Mancherial. have Changed my Surname as PASARTHI RAMESH S/o BUCHAIAH (New Name).
NTK-317336

SALE DEED DOCUMENTS LOST

I MOHD ABDUL AHAD S/o. ABDUL QUADER, Age:59 years, Occ: Government Servant, R/o. H.No.6-47 Nal Sab Galli, Mudhole, R/M. Mudhole, Dist: Nirmal,That, on 29.12.2023 I was travelling on my bike from my house to my BSNL office with my bag in which my original sale deed bearing Doc. No. 1027/2004 was kept missed in the middle way If found please inform the following number.
Cell: 8985805112

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

# బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి

అదనపు కలెక్టర్ శ్యామలా దేవి

విద్యార్థి, తల్లిదండ్రులకు సన్మానిస్తున్న అదనపు కలెక్టర్, అధికారులు

ఎదులాపురం, జనవరి 25: బాలికలు అన్ని రంగాల్లో రాణించాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్యామలాదేవి అన్నారు. జడ్పీ సమావేశ మందిరంలో మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమశాఖ, జిల్లామహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో జాతీయ బాలికల దినోత్సవాన్ని నిర్వహించారు. ముందుగా జిల్లా సంక్షేమ అధికారి కే మిల్కాతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్యామలాదేవి మాట్లాడుతూ.. నేటి సమాజంలో అబ్బాయిలతో సమానంగా అమ్మాయిలు అన్ని రంగాల్లో ముందుంటున్నారని పేర్కొన్నారు. విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఆదివాసీ తోటి తెగకు చెందిన సంప్రదాయాలను పాటల రూపం లో తెలియజేస్తున్న వారికి ప్రశంసా పత్రం అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి రమేశ్ రాథోడ్, సెక్టోరియల్ అధికారి ఉదయ శ్రీ, సీడబ్ల్యూసీ సభ్యుడు సమీరుల్లాఖాన్, డీసీపీవో రాజేంద్రప్రసాద్, మహిళా సాధికారత కేంద్రం జిల్లా కోఆర్డినేటర్ యశోద, సఖి కేంద్ర నిర్వాహకురాలు సరస్వతి, టీచర్లు, విద్యార్థులు, ఉన్నారు.

బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ మంత్రిజోగు రామన్న

## బాధితకుటుంబాలకు మాజీ మంత్రి పరామర్శ

ఎదులాపురం,జనవరి 25: పట్టణంలోని మహాలక్ష్మీవాడకు చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త దిల్షత్ తండ్రి పాషా బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి జోగు రామన్న గురువారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతికి గల కారణాలు తెలుసుకుని, సంతాపాన్ని ప్రకటించారు. కౌన్సిలర్ పందిరి భూమన్న, నాయకులు సాజీదొద్దీన్, విజ్జిగిరి నారాయణ, కాలనీ వాసులున్నారు.

## ఘనంగా పెర్సాపెన్ ఊరేగింపు

ఇచ్చోడ(సిరికొండ), జనవరి 25: సిరికొండ మండలంలోని కోసుపటేల్‌గూడ గ్రామంలో కుమ్రం వంశీయులు పెర్సాపేన్ ఊరేగింపు నిర్వహించారు. కుమ్రం వంశీయులు, మహిళలు నైవేద్యాలు సమర్పించారు. పొలిమేరలో దట్టమైన అడవిలో ఉన్న పెర్సాపేన్ వద్దకు చేరుకున్న భక్తులు గంగస్నానం చేసి, రాత్రి ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించి ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. కార్యక్రమంలో కుమ్రం భీంరావ్, కుమ్రం కోసెరావ్, కుమ్రం సోనేరావ్, గ్రామ పటేల్ కుమ్రం రావుజీ, దేవరి, జంగుబాపు, కుమ్రం యాదవ్‌రావ్, పెందుర్ చందు, పెందూర్ జంగు, పెందూర్ ఆనందరావ్, కుమ్రం రఘు, కుమ్రం జనార్దన్, శివకుమార్, లక్ష్మణ్, సాయి, కిరణ్ పాల్గొన్నారు.

## ఎంపీపీని కలిసిన సెక్రటరీలు

ఉట్నూర్, జనవరి 25: ప్రభుత్వం నుంచి క్రమబద్ధీకర ణ ఉత్తర్వులు అందుకున్న పంచాయతీ సెక్రటరీలు గు రువారం స్థానిక ఎంపీపీ పంద్ర జైవంత్‌రావును ఆయన కార్యాలయంలో కలిసి బొకె అందించారు. ఈ సంద ర్భంగా ఎంపీపీ పంద్ర జైవంత్‌రావు మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయడం ద్వారా వారి శ్రమను గుర్తించిందన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ఈ ప్రక్రియను ప్రారంభించింద ని గుర్తు చేశారు. మండల పంచాయతీ అధికారి మహేశ్ ఉన్నారు.

## భక్తిశ్రద్ధలతో పూజలు

తాంసి(భీంపూర్), జనవరి 25: మండలంలోని అందర్‌బంద్ జై జంగో, జై లింగో మహాపూజలు ఘనంగా నిర్వహించారు. గ్రామీ సమీపంలోని జంగో లింగో ఘన్ సంస్థాన్ వద్ద సంప్రదాయ వాయిద్యాల నడుమ పాటలు, నృత్యాలు చేస్తూ, మహా పూజలు నిర్వహించారు. దేవత గద్దెల వద్ద ముగ్గులు, రంగురంగుల పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. దేవతా చిత్రాలను ఉంచి సామూహిక పూజలు చేశారు. ఈ సందర్భంగా దీక్షాదారుడు ధర్మారావ్ మాట్లాడుతూ ఆదివాసీ సంస్కృతీ సంప్రదాయాల్ని కాపాడుకోవడంలో భాగంగా దీక్షలు చేపట్టినట్లు తెలిపారు. దీక్షాకాలంలో ఆచరించే నియమాలను వివరించారు. దేవతల అనుగ్రహంతో అందరూ బాగుండాలని కోరుకున్నట్లు వివరించారు. దాదాపు 30 మంది దీక్షాదారులు పాల్గొన్నారు. పూజల అనంతరం భిక్షను ఏర్పాటు చేసుకున్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మనోహర్, పటేల్ తుకారం పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో కనుగుట్ట విద్యార్థి ప్రతిభ

ప్రశంసా పత్రాన్ని అందుకుంటున్న అభినయ్

బోథ్, జనవరి 25: ఆదిలాబాద్ జిల్లాకేంద్రంలోని కస్తూర్బా బాలికల విద్యాలయంలో నిర్వహించిన జిల్లా స్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనలో కనుగుట్ట జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల విద్యార్థి అభినయ్ ప్రతిభ చూపాడు. ఇంట్లో వాష్ బేసిన్‌లో వాడిన నీరు వృథా పోకుండా, ఈ నీటిని టాయిలెట్ పరిశుభ్రతకు ఉపయోగపడేలా ఎలా వాడుకోవాలో ప్రదర్శించినందుకు గాను జిల్లా స్థాయిలో రెండో బహుమతికి ఎంపికయ్యాడు. జిల్లా అదనపు కలెక్టర్, జిల్లా విద్యాధికారి, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నాడు. కాగా అభినయ్‌ను పాఠశాల ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు, కనుగుట్ట గ్రామస్తులు అభినందించారు.

# రాష్ట్రస్థాయిలో డీఎంహెచ్‌వోకు ప్రశంసలు

- అభినందించిన ఉన్నతాధికారులు

ఎదులాపురం, జనవరి 25: ఆదిలాబాద్ జిల్లాలో మెరుగైన వైద్య సేవలందించినందుకు డీఎంహెచ్‌వో నరేందర్ రాథోడ్, జిల్లా వ్యాధి నివారణ టీకాల అధికారి డాక్టర్ వైసీ శ్రీనివాస్‌కు రాష్ట్ర స్థాయిలో ప్రశంసలు దక్కాయి. హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ హోటల్‌లో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వైద్యాధికారులతో సమావేశాన్ని గురువారం నిర్వహించారు. వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ కార్యదర్శి క్రిస్టినా, కమిషనర్ ఆర్వీ కర్ణన్, పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ రవీందర్ నాయక్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందుకున్నారు. జిల్లాలో 9 పీహెచ్‌సీలు, ఐదు పల్లె దవాఖానాలు, నాలుగు యూపీహెచ్‌సీలకు జాతీయ నాణ్యతా ప్రమాణ పత్రాలు అందుకున్నాయి. ఇందుకుగాను రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిచినందుకు డీఎంహెచ్‌వోకు, ఏనిమియా ముక్త్ భారత్ చైల్డ్ హెల్త్ ఇమ్యునైజేషన్‌లో ముందు ఉన్న జిల్లా వ్యాధి నివారణ టీకాల అధికారి డాక్టర్ వై సీ శ్రీనివాస్ ప్రశంసా పత్రాలు అందుకున్నారు. డిప్యూడీ డీఎంహెచ్‌వో డాక్టర్ సాధన, ఎన్‌సీడీ ప్రోగ్రాం అధికారి మెట్‌పెల్లివార్ శ్రీధర్, తదితరులున్నారు.

ప్రశంసా పత్రాన్ని అందుకుంటున్న డీఎంహెచ్‌వో

# భక్తి మార్గంలో నడవాలి

- బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పిలుపు

తాంసి(తలమడుగు), జనవరి 25: యువత భక్తి మార్గంలో నడవాలని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. మండలంలోని పల్సి తండా గ్రామంలో గురువారం సంత్ శ్రీ సద్గురు నారాయణ బాబా 28వ అఖండ హరినామ మహా యజ్ఞోత్సవంలో ఎమ్మెల్యే నాయకులతో కలిసి మాత ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పూజలు చేశారు. భక్తుల సమస్యను పరిష్కరించేందుకు నీటి వసతి కల్పిస్తామని హామీనిచ్చారు. ఎమ్మెల్యేకు స్థానికులు శాలువాలు, పూలమాలతో సన్మానించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

# ట్రాఫిక్ సమస్య పరిష్కరిస్తాం

- ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్

ఆదిలాబాద్ రూరల్, జనవరి 25: ఆదిలాబాద్ పట్టణంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ఆదిలాబాద్ జిల్లాకేంద్రంలోని కిసాన్ చౌక్ వద్ద వ్యాపారులు, ప్రజలు ట్రాఫిక్ వల్ల పడుతున్న ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని గురువారం కిసాన్ చౌక్ పరిసరాలను మున్సిపల్, ఆర్‌అండ్ బీ, ట్రాఫిక్ అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఆర్‌వోబీ పనుల అనంతరం రోడ్డును వెడల్పు చేసేలా, అదే విధంగా ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేస్తే ట్రాఫిక్ సమస్యను పరిష్కారానికి తోడ్పడుతుందని తెలిపారు. మున్సిపల్ మార్కెట్, ఆర్‌అండ్‌బీ శాఖలతో త్వరలో సమావేశం నిర్వహించి ట్రాఫిక్ సమస్యను నియంత్రించడానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

## రైతు కుటుంబాన్ని ఆదుకోవాలి

తాంసి(భీంపూర్), జనవరి 25: మండలంలోని పిప్పల్‌కోటి గ్రామానికి చెందిన ఎడపెల్లి రమేశ్ ఇటీవల ఇంట్లోనే ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. బాధిత కుటుంబాన్ని రైతు ఆత్మహత్యల నివారణ కమిటీ రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షుడు సంగెపు బొర్రన్న, సర్పంచ్ గంగన్నతో కలిసి గురువారం పరామర్శించారు. పంట ఆశిచిన దిగుబడి రాకపోవడంతో మానసికంగా కృంగిపోయి, అప్పులు ఎలా తీర్చాలో తెలియక మనోవేదనకు గురై ఆత్మహత్య చేసుకున్నట్లు పేర్కొన్నారు. బాధిత కుటుంబానికి రూ.6 లక్షల పరిహారం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతులు, గంగన్న, ఓం ప్రసాద్, నందయ్య పాల్గొన్నారు.

## ఒకరి ఆత్మహత్య

ఉట్నూర్ రూరల్, జనవరి 25: మద్యానికి బానిసై మండల కేంద్రానికి చెందిన అబ్దుల్ అమేర్(33) గంగన్నపేట్ గ్రామంలోని చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్ఐ మనోహర్ తెలిపిన వివరాల ప్రకారం అమేర్ భార్య, పిల్లలతో కలిసి కరీంనగర్‌లో కూ